ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

26-11-2025

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి: 01

సంచిక: 84

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు.



## ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం

## మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం

- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి,

2లో

## జిహెచ్ఎంసి సమావేశంలో గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని..ఎంఐఎం సభ్యులు
- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు

2లో



## ఐ బొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

- ఆయన భార్య ఎలాంటి సమాచరం ఇవ్వలేదు
- సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి





## మోగిన స్థానిక ఎన్నికల నగారా

- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

### నగరంలో ఉన్న విలువైన భూములు

## హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.



2లో



## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ

**అయోధ్య, ప్రభాత సూర్య :** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ

## ఆ అధ్యక్షుడిని మార్చండి!

- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి ఘాటు లేఖ
- పున్నా కైలాశ్ తమ కుటుంబం పట్ల తీవ్ర పదజాలం ఉపయోగించారన్న మంత్రి
- అతనిని వెంటనే డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్
- డీసీసీ అధ్యక్షుడిగా సరైై వ్యక్తికి అవకాశం ఇవ్వాలని డిమాండ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం ఒక లేఖ రాశారు. నల్గొండ డీసీసీ అధ్యక్షుడిని వెంటనే మార్చాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా నల్గొండ డీసీసీ అధ్యక్షుడిగా నియమించబడిన పున్నా కైలాశ్ గతంలో తన పట్ల, తన కుటుంబం పట్ల తీవ్ర పదజాలం ఉపయోగించారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిని తక్షణమే డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మీడియా ముందు తమను అసభ్య పదజాలంతో దూషించి అవమానించారని, సామాజిక మాధ్యమాలలో



## బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

- బీహార్ ప్రయోగాలు మా వద్ద పనిచేయవు
- సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు

కోల్‌కతా, ప్రభాత సూర్య : బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని,

## ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

- అరకొరగా మహిళలకు పంపిణీ
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట, ప్రభాత సూర్య :** కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండగకి 18 ఏళ్లు నిండిన 1.30కోట్ల మంది మహిళలకు చీరలు అందిస్తే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న 46లక్షల మందికే చీరలు ఇస్తున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత



# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య



ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నామని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నామని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్దాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్దాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నామని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# ఆ అధ్యక్షుడిని మార్చండి!

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇది తమ కుటుంబాన్ని బాధించిందని అన్నారు. ఈ మేరకు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. అలాగే, అతనిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా సరైన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని కోరారు. మరోవైపు, కొత్త డీసీసీ అధ్యక్షుడు కైలాశ్‌కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దతు తెలిపారు.

# జిహెచ్‌ఎంసి సమావేశంలో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీల్లో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్‌ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# ఐ బొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. . 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు. సినిమా సమీక్షలకు కూడా ఐబొమ్మ సైట్ పేరు వాడుకుంటున్నారు. భవిష్యత్‌లో వెబ్-3 టెక్నాలజీ కూడా రాబోతుంది. వెబ్-3 టెక్నాలజీతో పైరసీ చేస్తే పట్టుకోవడం కష్టం' అని అన్నారు. కాగా, నిన్న(సోమవారం) సాయంత్రంతో ఐబొమ్మ రవి కస్టడీ ముగిసింది. చివరి రోజు కస్టడీలో అధికారులు 3 గంటల పాటు అతడ్ని విచారించారు. విచారణలో రవి నుంచి పోలీసులు ఎలాంటి సమాధానాలు రాబట్టలేకపోయారని తెలుస్తోంది.

# బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా బనగావ్ లో మంగళవారంనాడు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బెంగాల్‌లో బీజేపీ గేమ్‌లు చెల్లవని అన్నారు. 'బిహార్‌లో ఎన్నికలు జరిగాయి. పాపం..అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు బెంగాల్‌లో ఎంతమాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సును వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేపట్టడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. హడావిడి వ్యవహారంతో ఓటర్ల జాబితా నుంచి ప్రజలను తప్పించాలని చూస్తే బీజేపీని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఇప్పటి ఓటర్ల జాబితాతోనే 2024లో ప్రధాని ఓట్లు సంపాదించారని, ఇప్పుడు అదే ఓటర్లను తప్పిస్తే.. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా తప్పించాలని అన్నారు. తాను ఇక్కడ ఉన్నంత వరకూ ప్రజలను ఓటర్ల జాబితా నుంచి ఎవరూ తప్పించలేరని స్పష్టం చేశారు.

# ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.83లక్షల మంది మహిళలుంటే 1.99లక్షల మందికే చీరలు ఇచ్చారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్‌లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పండగ.. పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్‌రెడ్డి ఓట్ల ఓట్లకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు.ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టానని రేవంత్‌రెడ్డి అంటున్నారు. చీర ఇచ్చాను సర్పంచ్ ఎన్నికల్లో మహిళలంతా ఓట్లు వేయండని చెబుతున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తానన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైంది? రెండు చీరలు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చిన మీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలి? పట్టణ ప్రాంతాల్లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు.. వడ్డీలేని రుణాలు లేవు. మహిళా సంఘాలు రూ.25వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగనామం పెడుతోంది. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. గతంలో స్త్రీనిధి కింద వడ్డీలేని రుణాలు ఇచ్చాం. ఇప్పుడు ఇవ్వట్లేదు. ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలోని మహిళా సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సు ఇవ్వలేదు.

# జిహెచ్‌ఎంసి పరిధి మరింత విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చించినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్




విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

(మొదటి పేజీ తరువాయి)

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు




చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.



## అయ్యప్ప భక్తులకు అన్నదానం మహాదానం:మొగుదాల రమేష్ గౌడ్

**చౌటుప్పల్. నవంబర్ 25. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో మంగళవారం మొగుదాల రమేష్ గౌడ్ కూతురు హర్షిని జన్మదినోత్సవ సందర్భంగా మోగదాల సహిత రమేష్ గౌడ్ లు అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం తమ కుటుంబ సభ్యుల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి,ఉప్పు ఆంజనేయులు, పెదగొని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, మలిగే శీను, తిరందాస్ జగన్నాథం, కుంటల శశికాంత్, పల్చం రాజేష్, పాశం కృష్ణ,బోరెం శ్రవణ్ కుమార్ రెడ్డి, కేతరాజు మహేష్, కొండమడుగు శ్రవణ్, పెంబర్ల గణేష్, అమృతం అశోక్, అల్లి కృష్ణ,మంద విజయ్ రెడ్డి,ముమ్మడి నవీన్,జాజుల శివ, తేజేశ్వర్, ఉప్పు సాయి దుర్గ, జోగేందర్ పాల్గొన్నారు.

## బీసీలను వంచిస్తున్న రాష్ట్ర,కేంద ప్రభుత్వాలు- చక్ర హరి రామరాజు, బీసీ జెఏసి చైర్మన్



**నల్లగొండ జిల్లా:** గ్రామ పచాయితీ ఎన్నికలలో బీసీలను రాజకీయ సమాధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 వ్యతిరేకంగా మంగళవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం చేయుటకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా మన నల్లగొండ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర ఈరోజు అనగా 25 నవంబర్ 2025 రోజున మధ్యాహ్నం 3 గంటలకు చక్రహరి రామరాజు బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేయనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చక్ర హరి రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో నెంబర్ 46 బీసీలకు గుదిబండ లాగా మారిందని అన్నారు. నల్లగొండ జిల్లాలో 2019లో బీసీలకు 164 స్థానాలు ఉండగా ఈ జీవో ప్రకారం 140 స్థానాలు మాత్రమే కేటాయించిందన్నారు. దీనివలన 24 స్థానాలు కోల్పోయిమన్నారు. ఇది బీసీలకు గొడ్డలి పెట్టి లాంటి జీవో అన్నారు. ప్రభుత్వం వెంటనే మార్పులు చేస్తూ పాత సీట్లను యధావిధిగా కొనసాగించలనారు. ఈ కార్యక్రమంలో కేశ బోయిన శంకర్ ముదిరాజ్, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, నల్ల సోమ మల్లన్న, నకిరికంటి కాశయ్య గౌడ్, కంది సూర్యనారాయణ, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, నల్ల మదు యాదవ్, గుంటోజు గోవర్ధన్, జెల్లా ఆదినారాయణ, గంజి బిక్షమయ్య నేత, మెరుగు సర్వయ్య ముదిరాజ్, సింగారం మల్లయ్య ముదిరాజ్, , కస్తూరి దామోదర్, సింగం సుధాకర్, తరుణ్, శివ, అరవింద్, ప్రవీణ్, విష్ణు, శివమణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాం

### మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 25(ప్రభాత సూర్య):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చిమిర్యాల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి వి.ఓ.ఏ లలిత ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపిల్లలకు చీరలను పంపిని చేయండి జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు అత్యున్నత నాణ్యతతో ఉన్నాయని, అందుకే మహిళలు వాటిని మెచ్చుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు సుర్వి అనిత,మోగుదాల నరేష్, సుర్వి నరేష్, సుర్వి ముత్యాలు,బత్తుల బాలయ్య, ఎర్పుల నర్సింహా, గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత

**నిరుపేద కుటుంబానికి చేయూత అభినందనీయం.. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్. నవంబర్ 25. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సంతోష్ చారి ఇటీవల మృతి చెందారు. నిరుపేదైన సంతోష్ చారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఆర్థికంగా చేయూతనందించారు. దాతల సహాయంతో జమైన 1,20,435 రూపాయలలో 1లక్ష రూపాయలను పిల్లల పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి డిపాజిట్ బాండ్,మిగితా 20,435 రూపాయల నగదును చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం కుటుబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ..మానవ సేవే మాధవసేవ అని, గ్రామం లోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పేద కుటుంబానికి అంతా ఒకటై చేయూతనందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



ఆకుల ఇంద్రసేనారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు గౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గుండె బోయిన రవికుమార్ యాదవ్, పాశం శ్రీనివాస్, రాచకొండ వేణు కుమార్,ఉదరి వెంకటేష్ మహాజన్,గోపన బోయిన మహేష్ యాదవ్, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, దోమాటి దయాకర్ రెడ్డి, పాశం రాజేష్, కడుపు ఉపేందర్ , గొడుగు లింగస్వామి,గంటీల యాదయ్య, ఎర్ర శ్రీధర్,సంతోష్ చారి క్లాస్ మెంట్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లి-బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా వైద్యబృందం

**నల్గొండ నవంబర్ 25 ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో గల మనోరమ హెూటల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ లేపాక్షి దాసరి గైనకాలజిస్ట్, వైద్య బృందం మలక్ పేట యశోద హాస్పిటల్ మాట్లాడారు. అత్యంత ప్రమాదకరమైన ప్లాసెంటా అక్రెటా కేసులో తల్లి-బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా వైద్యబృందం గర్భధారణలో కనిపించే అత్యంత అత్యవసర పరిస్థితుల్లో ప్లాసెంటా అక్రెటా చాలా తీవ్రమైనది. ఈ పరిస్థితిలో ప్లాసెంటా గర్భాశయం లోపలికి బలంగా అతుక్కుపోతుంది. డెలివరీ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగి తక్షణ సహాయం అందకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ప్లాసెంటా ప్రీవియాతో కలిసి ఉండటం, ముందు సిజేరియన్, ఇలాంటి సందర్భాల్లో మేము సాధారణంగా వేగంగా సిజేరియన్ హిస్టరెక్టమీ చేస్తాం. కానీ ఈ కేసులో ఫ్రోజెన్ పెల్విస్ కడుపులో టిబి కారణంగా ఏర్పడిన తీవ్రమైన అతుకులు ఉండటం వల్ల శస్త్రచికిత్స సవాలుగా మారింది.

ఇలాంటి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న కేసుల్లో సకాలంలో సరైన వైద్యాన్ని అందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు అనుభవజ్ఞులైన గైనకాలజీ, యూరాలజీ, అనస్థీషియా వైద్యులు, ముందస్తు ప్రణాళిక, అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అవసరం. అలాంటి హై-రిస్క్ కేసులో మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా సకాలంలో సరైన, అత్యంత క్లిష్టతరమైన శస్త్రచికిత్స చేసి తల్లి-బిడ్డల ప్రాణాలను కాపాడింది.

**కేసు వివరాలు:** ఓ మహిళకు వారాలు 3 రోజులు గర్భిణి. IVF ద్వారా గర్భం, ప్లాసెంటా ప్రీవియా, ప్లాసెంటా అక్రెటా, ప్రీ-గెస్టేషనల్ డయాబెటిస్, హైపోథైరాయిడిజం, గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో యశోదా ఆసుపత్రికి వచ్చారు. ఆమెను మలక్ పే పరీక్షలు – నిర్ధారణ ఐ వి




ఎఫ్ గర్భధారణ ప్లాసెంటా ప్రీవియా ప్లాసెంటా అక్రెటా
డయాబెటిస్‌జి, హైపోథైరాయిడిజం
హైపర్‌టెన్షన్‌జి
మునుపటి ఎల్ ఎస్ సి ఎస్
కడుపులో తీవ్రమైన అతుకులు
శస్త్ర చికిత్స

12/11/2025న ఎలక్టివ్ ఎల్ ఎస్ సి ఎస్ చేయగా, ప్లాసెంటా పూర్తిగా అతుక్కుపోయి ఉండటం వల్ల సబ్ టోటల్ సిజేరియెన్ హిస్ట్రక్టమీ చేయాల్సి వచ్చింది. అంటే మొత్తంగా గర్భాశయాన్ని కూడా తొలగించాల్సి వచ్చింది.

శస్త్రచికిత్స చేసిన డా. లేపాక్షి దాసరి, గైనకాలజిస్ట్ లాప్రోస్కోపిక్/రోబోటిక్ సర్జన్

డా. జ్యోత్స్న, గైనకాలజిస్ట్ డా. అశ్విని అనస్థెషియా
గర్భాశయానికి బ్లాడర్ బలంగా అతుక్కుపోయి ఉంది
ఫండస్ మరియు వెనుక భాగంలో పేగు అతుక్కుపోయి ఉంది %-% ఫ్రోజెన్ పెల్విస్ రక్తస్రావఫ్రోజెన్ పెల్విస్ ఉన్నప్పటికీ మా బృందం సకాలంలో సరైన శస్త్రచికిత్స చేసి బిడ్డను కాపాడగలిగింది."

**డా. లేపాక్షి దాసరి, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, మలక్ పేట్ - యశోదా ఆసుపత్రి**

"అతుకులు చాలా తీవ్రమైన స్థితిలో ఉండటం వల్ల శస్త్రచికిత్స చాలా సవాలుగా ఉంది. అయినప్పటికీ జాగ్రత్తగా చేసి విజయవంతంగా పూర్తి చేయగలిగాం."డా. కాశీనాథం, యూరాలజిస్ట్, మలక్ పేట్ యశోదా ఆసుపత్రి ఆపరేషన్ తర్వాత రోగి స్థితి కీలకం. ఐసీయూలో మా బృందం దగ్గరపరిశీలిం చడంతో ఆమె సురక్షితంగా కోలుకుంది." డా. కలాధర్, హెచ్ ఓ డి ఏందది క్రిటికల్ కేర్, మలక్ పేట్ యశోదా ఆసుపత్రి ఫలితం అత్యంత క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాన్ని కాపాడే యశోదా ఆసుపత్రుల అత్యుత్తమమైన సేవలకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. అత్యాధునిక ప్రసూతి అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ ఇంటర్వెన్షనల్ సర్జరీ టీముల సేవలు, నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ 24 గంటలూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న

**టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్25:** నర్సాపూర్ పట్టణ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై టీ పి సీ సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ధ్వజస్తంభం,విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవంలో భక్తులతో కలసి పూజలో పాల్గొన్నారు .అనంతరం మెదక్ జిల్లా శివం పేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తి పీఠంలో యాగ శాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ భగలాముఖి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి,మరియు శ్రీ భగలాముఖి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు. నూతనంగా రెండవ సారి మెదక్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. స్తానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా లో మెజారిటీ స్థానాలలో గెలిచేందుకు శాయి శక్తులా కృషి చేయాలని



అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవ సారి మెదక్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి, మల్కాజీ గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మాధవ రెడ్డి మాజీ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహిళా సాధికారత తోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి





### మంత్రి దామోదర్ రాజనర్సింహ

### మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు

### ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 25 :** జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయని మంత్రి అన్నారు.పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది




సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ విమర్శించారు. అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు,పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయాకరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు.సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు.మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు.మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పిడి డిఆర్డిఓ జ్యోతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పెరిష , వివిధ మండలాల మహిళా సమక్ష అధ్యక్షులు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించిన - వదనం శేఖర్- రజిని దంపతులు

**సంస్థాన్ నారాయణపూరం ,నవంబర్ 25(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం కేంద్రం కేంద్రం లో హరి హరి పుత్ర అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన వదనం శేఖర్- రజిని దంపతులు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ స్వాములు, అన్న సంతర్పణ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర లో ఇందిరమ్మ చీరల పంపిణీ






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్25:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ చీరల పంపిణీ మంగళ వారం హత్నూర మండలంలోని ఆయా గ్రామాల లో పండుగలా జరిగింది. గ్రామాలలో గ్రామ సామాక్య సంఘం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ చీరల పంపిణీ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పండుగలా కొనసాగుతుందన్నారు.మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలకు ఇప్పుడు ఇచ్చిన చీరలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలు చాలా బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...





శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కొండాపూర్ అబ్కారీ (ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్) పోలీస్ స్టేషన్ ను తెలంగాణ ప్రభుత్వ పీఏసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 9 పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మల్కాజ్గిరి సర్కిల్ కాప్రా, ఘట్కేసర్, అల్వాల్, ఉప్పల్ (నాచారం), మేడ్చల్ సర్కిల్ పరిధిలో కొంపల్లి (కుత్బుల్లాపూర్), కూకట్ పల్లి (బాలనగర్), అలాగే సరూర్నగర్ సర్కిల్ లో మీర్పేట్, పెద్ద అంబర్పేట్, అలాగే శంషాబాద్ సర్కిల్ లో గండిపేట్, కొండాపూర్ లలో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ చేస్తోందన్నారురహిత తెలంగాణను సాధించుకుందామని, వీటి నియంత్రించేందుకు వీటి ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థ మరింత బలోపేతం ఎంతో అవసరం అన్నారు. మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం సాయి శక్తుల కృషి శంకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలి. కొత్తగా మంజూరైన ఆఖరి స్టేషన్ల భవనాల కోసం స్థలాలు, భవన నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి ని సంప్రదించి మంజూరు చేయిస్తామన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపి ఈవో శంషాబాద్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఈ ఎస్ శేర్లింగంపల్లి ఎస్ హెచ్ ఓ సురేష్ గౌడ్, ఎస్సైలు కిరణ్ కుమార్, మోహన్ తో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ప్రజా సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గాహిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలో జలమండలి నిధులతో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయించినందుకు ఎమ్మెల్యే నివాసంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాహితమే తన జీవితాశయం అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. దుర్గాహిల్స్ లో మంచినీటి సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించి ప్రజలకు అండగానిలిచారని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించడం వలన ప్రజలు నన్ను నాలుగో సారి అసెంబ్లీ కి పంపించారని గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్ ప్రేమ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకట్రావు, దండు వెంకటరెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వి విష్ణువర్ధన్ రెడ్డి, విశ్వనాథ్, జిశ్వనాథ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి ఆలయంలో ధ్వజారోహణం

**పెబ్బేరు నవంబర్‌బీ25 ప్రభాత సూర్య :** అయోధ్యలో రామ మందిరం పూర్తయిన సందర్భంగా అయోధ్యదేవాలయంలో ధ్వజారోహణం చేయడం శుభ పరిమాణం స్వాగతిస్తూ అందులో భాగంగా మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ చేసిన అనంతరం షిరిడి సాయి సేవా సమితి సభ్యులు పెబ్బేర్ లోని శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ధ్వజారోహణం చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ నవంబర్ 25 తేదీని పురస్కరించుకొని ద్వజారోహణం చేయడం జరుగుతుందనీ వారు తెలిపారు. అయోధ్యలో రామ మందిరం పూర్తిచేసుకుని ధ్వజారోహణం చేసుకున్న పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలోని ప్రజలందరూ తమ తమ ఇళ్లపై కాషాయ జెండాను ఎగరవేయాలని వారు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో షిరిడి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు ప్రకటించిన పంచాయతీ రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలి

## స్టేషన్ఘన్పూర్ బీసీ జేఏసీ నేతల డిమాండ్

**జనగామ జిల్లా :** నవంబర్ 25(ప్రభాత సూర్య): స్టేషన్ఘన్పూర్ మండలంలో ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన నిర్ణయించారు ప్రభుత్వం బీసీలకు పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని బీసీలను నమ్మించి పనిచేయని జీవోలు ఇచ్చి గౌరవ కోర్టు ఆదేశాల మేరకు 50% మించకూడదని అనే విషయాన్ని సాకుగా చూపించి బీసీలకు గత ప్రభుత్వం ఇచ్చిన బీసీలకు 27% రిజర్వేషన్ కూడా ఇవ్వకుండా 16 శాతం మాత్రమే ఇచ్చి బీసీలను మరొక్కసారి మోసం చేసే ప్రయత్నం జరుగుతుంది కావున బీసీ లందరూ ఆలోచించాలి ఆలోచించాలిమండలంలో ఉన్న 15 గ్రామపంచాయతీ లకు గాను బీసీలకు అన్యాయం జరిగింది ఒకటి బీసీ జనరల్ గా ఒకటి బీసీ మహిళగా ప్రకటించినారు 15 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలో బీసీలకు కేవలం రెండు కేటాయించడం ఈ బీసీలకు చేసిన అన్యాయంగా పరిగణించడం జరుగుతుంది తక్షణమే ఈ రిజర్వేషన్ రద్దుచేసి న్యాయబద్ధంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ గట్టు రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు జనగామ జిల్లా గడ్డం రాజు గౌడ్,నియోజకవర్గ బీసీ జేఏసీ కో కన్వీనర్లు పెసరు సారయ్య ముదిరాజ్,పొన్న శ్రీనివాస్ జేఏసీ,గట్టు శ్రీనివాస్ గౌడ్, మేకల మల్లేష్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్,గట్టు శివ, ఇల్లందుల రాజు,బోద్దున రవి నేత తదితరులు పాలుగోన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు చీరలు పంపిణీ

## మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 25( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మహ్మదాబాద్ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అమరేందర్, గ్రామ శాఖ సురేష్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, పచ్చిపాల రాముడు, ముత్యాల విజయ్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షులు జయంతి తదితరులు పాల్గొన్నారు.

# పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎక్సైజ్ సిబ్బంది....

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీ. ఐ.లక్ష్మణ్ గౌడ్ , మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాను అని,మాధకద్రవ్యాల ను అరికట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖ ను మరింత బలోపేతం చేస్తున్నామని, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్ తో పాటుగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆదాయం కాదు ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడానికి కృషి చేస్తున్నాం అని, డ్రగ్స్ ను అరికట్టాలని , ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.





# ఈ ఆసుపత్రికి ఆయుర్వేద వైద్యం కోసం రోగులు రారు

## వచ్చిన ఆయుర్వేద డాక్టర్ అందుబాటులో ఉండరు.

## డాక్టర్ లేక, రోగులు రాక మందులు మౌనం పాటిస్తాయి




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 25 :** ఆమె ఒక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు. ఆమె పేరు చెబితేనే ఆసుపత్రి సిబ్బందికి హడల్. ఆమె ఎప్పుడు డ్యూటికి వస్తుందో ఎప్పుడు వెళుతుందో ఆమెకే తెలువదు. వారానికి ఒక సారి విధులకు హాజరయ్యి వారం మొత్తం హాజరు వేసుకుంటుంది. ఆ ఆసుపత్రిలో మొత్తం ముగ్గురే ముగ్గురు. ఒకరు డాక్టర్ ఇద్దరు సిబ్బంది. వంతుల వారిగా డ్యూటికి వస్తారు. ఒకరు వచ్చిన రోజు మరొకరు రారు. డాక్టర్ వచ్చిన రోజు మధ్యాహ్నం వరకు ఉండి వెళ్లిపోతారు. ఇదెక్కడ అంటారా..? అదేనండి సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పరిస్థితి. ఈ ఆసుపత్రికి ఆయుర్వేద వైద్యం కొరకు రోగులు రారు. వచ్చినా వైద్యురాలు అందుబాటులో ఉండరు. ఇక వైద్యులు లేకా, రోగులు రాక మందులు మౌనం పాటిస్తున్నాయి. ఉన్న మందులను ఏమి చేస్తున్నారు. ఎవరికి ఇస్తున్నారు. ఎక్స్పైరీ అవుతున్నాయా..? లేదా చెత్తలో పడేస్తున్నారా..? వారికే తెలువాలీ. అయితే ఈ డాక్టర్ గతంలో కూడ విధులకు హాజరు కాకుండానే హాజరు రిజిస్టర్ లొ సంతకాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయినా కూడా ఇక్కడ డాక్టర్ గా పనిచేసిన శంకర్ నాయక్ అనే డాక్టర్ను ఇక్కడి నుండి సస్పెండ్ చేసిన పరిస్థితి ఈమె వత్తిడి వలనే జరిగింది అనేది గుస గుసలు, గతంలో ఉన్న డిఎంహెచ్వో గాయత్రీ దేవి ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతిరోజు ఉద్యోగానికి వచ్చే డాక్టర్ శంకర్, కానీ ఈమె ఉద్యోగానికి సరిగా రాకపోవడంతో హాజరు రిజిస్టర్లో ఈమెకు ఆబ్సెంట్ వేయడంతో ఆయనపై పగబట్టి ఆయనను సస్పెండ్ చేపించిన ఘనత ఈ డాక్టర్ గారిది, డాక్టర్ శంకర్ పై అనేక రకాలుగా ఆయనపై లేనిపోని అబాండాలు మోపి ఆయనను ఇక్కడి నుండి సస్పెండ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది ఈ డాక్టరే, కానీ ప్రస్తుతం ఈ డాక్టర్ గారు డ్యూటీ కి రారు వచ్చిన ఒకరోజు వచ్చి తన వారం రోజుల హాజరు ఏసుకొని వెళుతుంది అంటే ఆమెకు ఈ డాక్టర్ ఉద్యోగం అవసరమా అనేది ప్రజలకు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అయితే ఈ డాక్టర్ ఒక మాజీ ఎమ్మెల్యే కి చుట్టమని తెలిసింది. ఆయన అండ చూసుకొని ఈ మె ఈ విదంగా విధులకు డుమ్మా కొడుతుందనేది బహిరంగ రహస్యం. ప్రతినెలా విధులకు రాకున్నా వేల రూపాయల వేతనాలు మాత్రం వీరి అకౌంట్ లొ పడాల్సిందే. ప్రజలకు మాత్రం ఈ ఆయుర్వేద వైద్య శాలతో రవ్వంత కూడ ఉపయోగం లేదు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ప్రజలకు ఉపయోగపడని ఈ ఆయుర్వేద ఆసుపత్రి వల్ల ప్రభుత్వానికి భారం, నిధుల దుర్వినియోగం తప్ప ఎలాంటి ఉపయోగం లేదని స్థానికులు అంటున్నారు. ఈ ఆసుపత్రికి ఈ పోస్టింగ్ అవసరమా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ఆయుర్వేద ఆసుపత్రి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు





## పంతంగిలో ముగిసిన 69వ అండర్-17 ఎస్.జి.ఎఫ్ క్రీడలు

## అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి లింగయ్య

## జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ

**చౌటుప్పల్.నవంబర్ 25. ప్రభాత సూర్య :** విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి లింగయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలోని పంతంగి గ్రామంలో జరిగిన 69వ అండర్ -17 ఖోఖో రాష్ట్రస్థాయి క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి లింగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ, మండల విద్యాధికారి ఈ గురువారావు లు ముగింపు సంబరాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 69వ అండర్ -17 బాల బాలికల రాష్ట్రస్థాయి కోకో టోర్నమెంటు పంతంగి గ్రామంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా క్రీడాకారులు పాల్గొని రాష్ట్రానికి, పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, వారు అభినందించారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడలపై,విద్యపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలలో వారికి స్పోర్ట్స్ కూడా ఉంటుందని గుర్తు చేశారు. ఇటువంటి అవకాశాలను విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అండర్ -17 బాలికల ఖో ఖో విభాగంలో అదిలాబాద్ జిల్లా క్రీడాకారులకు ప్రథమ స్థానం, మహబూబ్ నగర్ జిల్లా కు ద్వితీయ స్థానం, నల్లగొండ జిల్లాకు మూడవ స్థానం దక్కించుకోగా అలాగే ఖోఖో బాలుర విభాగంలో అదిలాబాద్ జిల్లాకు ప్రథమ స్థానం, రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం, కరీంనగర్ జిల్లాకు మూడవ స్థానంలో విద్యార్థులు గెలుపొందినట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతంగి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సత్యనారాయణ, రాష్ట్ర క్రీడ సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కందడి దశరథ రెడ్డి, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ పంతంగి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొన్నగని కృష్ణమూర్తి గౌడ్, పంతంగి మాజీ గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం, దూడల బిక్షం గౌడ్, బోయ వెంకటేష్, సుందరయ్య, చంద్రశేఖర్ రెడ్డి,అంబేద్కర్, క్రీడాకారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు చొరవ

## కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు.మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని కమీషనర్ బి.శరత్ చంద్ర 18వ డివిజన్ ఎస్వీబీఎస్ కాలనీ, 9వ డివిజన్ లోని భరత్ నగర్ కాలనీలో డోర్ టు డోర్ చెత్త సేకరణను ఆయన పరిశీలించారు. అంతేకాకుండా కిస్మత్ పూర్ మార్కెట్ ఏరియాలో స్వీపింగ్ ప్రక్రియను కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, జగన్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.





## మహిళాభివృద్ధే ప్రధాన ఎజెండా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** మహిళాభివృద్ధే తమ ప్రధాన ఎజెండా అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మహిళలు ఆర్థిక పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన ప్రతి చర్యపై దృష్టి పెడుతామన్నారు. శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. అందులో భాగంగా సుమారు 932 మంది స్వయం సహాయక సంఘాలకు రూ.1,06,29,376 వడ్డీ లేని రుణాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి, కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి, కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి ఈ వడ్డీ లేని రుణాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఈ రుణాలు మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ఒక గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ పడ్డ కూడా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నవైనం

### డ్వాక్రా గ్రూపుల సిఏ కళావతి, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్ నిర్వాకం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 25 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాసునూరు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో



పంచాయతీ ఎన్నికల కోడ్ పడినా కూడా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, డ్వాక్రా గ్రూపుల సీఏ కళావతి డ్వాక్రా మహిళలను ఒక్కొక్కరిగా పిలుస్తూ ఈ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని బిజెపి నాయకులు అశోక్ తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల కోడ్ పడిన మీకు చీరల పంపిణీ చేయమని ఏ అధికారులు అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించగా నోరు ఎలా పెట్టుకుని చూస్తూ ఉండిపోయాడు ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, కానీ సి ఏ మాత్రం మాటకు మాట మాట్లాడుతూ నోరు మూపించే ప్రయత్నం చేస్తూ గట్టిగా వాదించింది. ఈ విషయమై అధికారులు ఆమెపై చర్యలు తీసుకోవాలని ఆయన వాట్సాప్ గ్రూపులో వారు చేస్తున్న నిర్వాహకాన్ని షేర్ చేశారు.

## ప్రజా సమస్యలపై జీహెచ్ఎంసీ కౌన్సిల్లో చర్చించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** నగర శివారు మైలార్ దేవ్ ఫల్లి డివిజన్‌లో ప్రజల సమస్యలను పరిష్కారంపై దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన తోటి బీజేపీ కార్పొరేటర్ లు, సహచర కార్పొరేటర్ లతో కలసి కౌన్సిల్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహా నగరంలోని అన్ని డివిజన్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన సత్వర చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ కార్పొరేటర్ లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మహా నగరం చాలా సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందుకు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ ను కోరారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద మెదక్ పార్లమెంట్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేమాతర గీతం గీతాలాపన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేయర్ ఒప్పుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కూడా అంగీకరించాయి. మజ్లిస్ పార్టీ సభ్యులు కనీసం గౌరవం లేకుండా వారు కుర్చీలో నుంచి లేవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం స్వాతంత్ర్యం కోసం వందేమాతరం ఉద్యమం చేసి నినాదం ఇస్తే కులం, మతం, ప్రాంతం చూడకుండా, ఉద్యమం చేశారని గుర్తు చేశారు. కానీ మజ్లిస్ సభ్యులు దానికి మతం రంగు పుస్తున్నారన్నారు. వారి పై చర్యలు తీసుకోవాలని మేయర్ ను కోరినట్లు తెలిపారు.

# స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం అండ





### మహిళల వ్యాపార విస్తరణకు పునాది
### ఎస్ ఎస్ జి గ్రూపులకు భారీ రుణాల మంజూరు
### మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు
### వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్
### టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 25:** సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎస్ ఎస్ జి గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలోవిజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఎస్ ఎస్ జి గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు .గతంలో జిల్లాలో 150కి పైగా కొత్త ఎంటర్ప్రైజ్‌లు స్థాపించబడినట్లు తెలిపారు. సంగారెడ్డిలో పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల్లో ఉన్న అవకాశాలను సమిష్టి తత్వంతో వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలపై ప్రతి మహిళా సభ్యురాలికి అవగాహన అవసరమని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థిక స్థితిగతులు మాత్రమే కాకుండా సామాజిక ప్రగతి కూడా సాధ్యమవుతుందన్నారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు , ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం





### శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు నవంబర్ 25. ప్రభాత సూర్య:** రాష్ట్రంలో ఉన్న మహిళలను మహారాణులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని వల్లపురెడ్డి పంక్షన్ హాల్ లో పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలాల మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేశామని,కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. బస్సులకు మహిళలను యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల



ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదినీ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి,మాజీ ఎంపీపీ పద్మ వెంకటరమణ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బి.రాంచంద్రారెడ్డి,గంధం రంజిత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పెబ్బేరు పట్టణ మాజీ సర్పంచ్ అక్కి సుశీల,కౌన్సిలర్ అక్కమ్మ, సురేందర్ గౌడ్, బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,తాసిల్దార్ మురళి గౌడ్, ఏపిఎం శ్రీనివాస్ ఏపీఎం శ్రీనివాస్ మరియు మండల నాయకులు,మహిళా సమాఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ ఐ టి కి మరో ప్రతిష్టాత్మక గుర్తింపు

**ఎన్‌బిఎ టైర్-× గుర్తింపు సాధించిన ఎస్ ఆర్ ఐ టి**

**ఐదు బి.టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్-× గుర్తింపు**

**ఎస్‌ఆర్‌ఐటికి జాతీయ ప్రమాణాల మండలి టైర్-× గుర్తింపు**




**అనంతపూర్, నవంబర్ 25( ప్రభాత సూర్య ):** బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్‌ఆర్‌ఐటి) మరో కీలక విజయాన్ని సాధించింది. అర్హత కలిగిన మొత్తం ఐదు బి.టెక్ అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సులకు టైర్-× కింద నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్ బి ఎ) గుర్తింపు లభించింది. ఈ గుర్తింపు పొందిన ఈ ప్రాంతంలోని మొదటి ప్రైవేట్ స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ ఆర్ ఐ టి నిలిచింది.ఈ సందర్భంగా ఎస్‌ఆర్‌ఐటి యాజమాన్యం కళాశాల ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి , ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. బాలకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ యం. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

**కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ..**

"ఎస్ ఆర్ ఐ టి విద్యా ప్రమాణాలకు కట్టుబడి, నిరంతర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. గత కొన్నేళ్లుగా అనేక ప్రతిష్టాత్మక విజయాలను సాధించి, విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. 2017లో న్యాక్ (న్యాక్) నుండి 'ఎ' గ్రేడ్, 2018లో మూడు బి.టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్-×× గుర్తింపు, 2019లో స్వయంప్రతిపత్తి (అటానమస్) హోదా లభించాయి. ఇప్పుడు మొత్తం ఐదు బి.టెక్ కోర్సులకు ఎన్ బి ఎ టైర్-× గుర్తింపు రావడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచింది" అని తెలిపారు.

**టైర్-× గుర్తింపు పొందిన బి.టెక్ కోర్సులు:**

కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్

ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్

మెకానికల్ ఇంజనీరింగ్ ఐఐటీలు, ఎన్‌ఐటీలుకు చెందిన నిపుణులతో కూడిన ఎన్బీఏ పరిశీలనా కమిటీ 2025 జూలై 18 నుండి 20 వరకు ఎస్‌ఆర్‌ఐటి క్యాంపస్‌ను సందర్శించి, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, పరిశోధనా వాతావరణం, పరిపాలనా విధానాలు, ప్లేస్‌మెంట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. కళాశాలలో ఉన్న పర్యావరణ హితమైన ప్రశాంత వాతావరణం, ఆధునిక ప్రయోగశాలలు, శ్రద్ధగల అధ్యాపకులు, అద్భుతమైన ప్లేస్‌మెంట్లను కమిటీ ప్రశంసించినట్లు పేర్కొన్నారు."ఈ గుర్తింపు, ఎస్ ఆర్ ఐ టి అందిస్తున్న నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యకు, విద్యార్థి పురోగతిపై యాజమాన్యం కలిగిన అంకితభావానికి ప్రతీక" అని కరస్పాండెంట్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రియమైన వారి గుండె చప్పుడు వినిపించే.. లవ్ లాకెట్

ప్రేమికులు తరచు చెప్పుకునే మాట.. 'నా హృదయ స్పందన నువ్వేనని'. మరి ఇప్పుడు మీ ప్రియమైన వారి గుండె చప్పుడును ఎల్లప్పుడూ మీరు వినేందుకు వీలుగా రూపొందించినదే ఈ లాకెట్. ఇదొక లవ్ లాకెట్. దీనిని ధరించిన వారు తమ గుండె చప్పుడును తమ ప్రియమైన వ్యక్తితో పంచుకోవచ్చు.ఇందుకోసం రెండు లాకెట్లను నేరుగా ఇద్దరు వాడుకోవచ్చు. ఒకరి వద్దే లాకెట్ ఉంటే, మొబైల్ యాప్‌లో వారి కాంటక్ట్‌ను సేవ్ చేసుకొని వాడాలి. లాకెట్‌లో ఉండే బటన్‌ను నొక్కినప్పుడు, మీరు ఎంచుకున్న వారికి మీ గుండె చప్పుడు ఆడియోను చేరవేస్తుంది. ధర రూ. పది నుంచి ఇరవై వేల వరకు ఉంది. వివిధ రంగుల్లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## ఎక్కువ వడ్డీ అందించే పోస్టాఫీస్ స్కీమ్

### ఎలా అప్లై చేయాలంటే?




మహిళలు, బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో 'మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్' ఒకటి. ఈ పథకాన్ని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ 2023 జూన్ 27న ప్రారంభించింది. ఇది ఈ నెల చివరి నాటికి క్లోజ్ అవుతుందని తెలుస్తోంది. ఇంతకీ ఈ పథకానికి అర్హులు ఎవరు?, ఎలా అప్లై చేయాలి? అనే వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

**మీూజ స్కీమ్ కోసం ఎవరు అర్హులు**

- ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలనుకునేవారు భారతీయులే ఉండాలి.
- ఈ స్కీమ్ కేవలం స్త్రీలకు మాత్రమే.
- వ్యక్తిగతంగా ఈ పథకానికి అప్లై చేసుకోవచ్చు. మైనర్ ఖాతా అయితే తండ్రి / సంరక్షకులు ఓపెన్ చేయవచ్చు.
- గరిష్ట వయోపరిమితి లేదు, కాబట్టి ఎవరైనా మహిళలు అప్లై చేసుకోవచ్చు.

**ఎలా అప్లై చేసుకోవాలి?**

- మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్ కోసం అప్లై చేసుకోవాలనుకునేవారు.. సమీపంలో ఉండే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ లేదా ఈ ఫథకం ఉన్న బ్యాంకులో అప్లై చేసుకోవాలి.
- ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఫామ్ డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన వివరాలను ఫిల్ చేసిన తరువాత.. కావలసిన డాక్యుమెంట్స్ జతచేయాల్సి ఉంటుంది.
- ఎంత డిపాజిట్ చేస్తారో ధరఖాస్తులోనే వెల్లడించాలి (రూ. 1000 నుంచి రూ. 2 లక్షల వరకు).

**అప్లై చేయడానికి అవసరమైన డాక్యుమంట్స్**

- మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకానికి అప్లై చేసుకోవడానికి.. పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డిపాజిట్ చేసే మొత్తం లేదా చెక్, అడ్రస్ ప్రూఫ్ కోసం పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ వంటి డాక్యుమెంట్స్ అవసరం.

**పెట్టుబడి ఎంత పెట్టాలి? వడ్డీ ఎంత వస్తుంది**

- మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో రూ. 1000 నుంచి రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం గడువు రెండేళ్లు. ఇందులో వడ్డీ 7.5 శాతం ఉంటుంది. అంటే మీరు ఇప్పుడు ఈ స్కీమ్ కింద ఇన్వెస్ట్ చేస్తే.. రెండు సంవత్సరాల తరువాత అసలు, వడ్డీ కలిపి తీసుకోవచ్చు. ఏదైనా అత్యవసర సమయంలో డిపాజిట్ మొత్తంలో 40 శాతం విత్‌డ్రా చేసుకోవచ్చు. ముందుగా విత్‌డ్రా చేసుకుంటే వడ్డీ రేటు తగ్గే అవకాశం ఉంటుంది.

## రియల్‌ఎస్టేట్ ఏజెంట్లకు కేంద్రమంత్రి సూచన

భారత రియల్ ఎస్టేట్ రంగ వృద్ధికి వీలుగా.. కార్యకలాపాల్లో విశ్వాసం, పారదర్శకత ఉండేలా చూడాలని ఈ రంగానికి చెందిన ఏజెంట్లకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సూచించారు. 2030 నాటికి రియల్ ఎస్టేట్ మార్కెట్ రూ.85 లక్షల కోట్లకు చేరుకోనుందన్న అంచనాను ప్రకటించారు.నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ ఇండియా (నార్%-%ఇండియా) వార్షిక సమావేశంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి మాట్లాడారు. అంతర్జాతీయంగా అత్యుత్తమ ప్రమాణాలను, కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని పరిశ్రమను కోరారు. నార్%-%ఇండియాలో 50వేల మంది ఏజెంట్లు సభ్యులుగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగం వృద్ధిలో ఏజెంట్ల పాత్రను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.డెవలపర్లు, వినియోగదారుల మధ్య వీరు కీలక వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఏజెంట్ల సూచలను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. 2016లో రెరాను తీసుకురావడాన్ని అద్భుత సంస్కరణగా పేర్కొన్నారు. డెవలపర్లు, కొనుగోలుదారుల మధ్య వివాదాల నివారణకు దీన్ని తీసుకొచ్చారు.అలాగే, రియల్ ఎస్టేట్‌లోకి నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, వ్యాపార సులభతర నిర్వహణకు తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. 2047 నాటికి దేశ జనాభాలో సగం మంది పట్టణాల్లోనే నివసించనున్నట్టు చెప్పారు.

## 2030 నాటికి రెట్టింపు ఉద్యోగాలు



వేగంగా వృద్ధి చెందుతున్న భారత మార్కెట్ తమ కార్యకలాపాలకు సంబంధించి కీలకంగా ఎదుగుతోందని జర్మన్ సెమీకండక్టర్ల సంస్థ ఇన్ఫినియోన్ టెక్నాలజీస్ సీఎంవో ఆండ్రియాస్ ఉర్షిజ్ తెలిపారు. తమకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 58,000 మంది, భారత్‌లో 2,500 మంది పైగా ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2030 నాటికి ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నట్లు ఆయన వివరించారు.దేశీయంగా ఇతర భాగస్వాములతో కలిసి పని చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆండ్రియాస్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి తమ గ్రూప్ ఆదాయంలో భారత్ వాటా సింగిల్ డిజిట్ స్థాయిలోనే ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో ఇది మరింతగా పెరగనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, సమీప భవిష్యత్తులో ఇక్కడ తయారీ ప్లాంటు ఆలోచనేదీ లేదని వివరించారు. మరోవైపు, కొత్త ఆవిష్కరణలను వేగవంతం చేసే దిశగా ఎలక్ట్రానిక్స్, మైక్రో ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో స్టార్టప్‌లకు సహాయం అందించేందుకు వాణిజ్య, పరిశ్రమల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆండ్రియాస్ చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమలో ఇన్ఫినియాన్ టెక్నాలజీస్‌తోపాటు విభిన్న కంపెనీలు యువతకు అవకాశాలు కల్పిస్తుంది. ఈ పరిశ్రమలో ప్రధానంగా హార్డ్ వేర్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, చిప్ డిజైన్, క్వాలిటీ అస్యూరెన్స్, డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ వంటి విభాగాల్లో ఉద్యోగాలుంటాయి. ఇంటెల్, మైక్రాన్, ఇన్ఫినియన్ టెక్నాలజీస్, గ్లోబల్‌ఫౌండ్స్.. వంటి కంపెనీలు భారత్‌లో చురుకుగా నియామకాలు చేపడుతున్నాయి.

## ఒప్పో నుంచి ఎఫ్29 స్మార్ట్‌ఫోన్లు

**ధర రూ. 23,999 నుంచి ప్రారంభం**



స్మార్ట్‌ఫోన్ల తయారీ దిగ్గజం ఒప్పో తాజాగా ఎఫ్29 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. వీటిలో ఎఫ్29 ధర రూ. 23,999 నుంచి, ఎఫ్29 ప్రో మోడల్ రేటు రూ. 27,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇవి వరుసగా మార్చి 27, ఏప్రిల్ 1 నుంచి లభిస్తాయని సంస్థ తెలిపింది. 6.7 అంగుళాల స్క్రీన్, 50 ఎంపీ కెమెరా, 6,500 ఎంఏహెచ్ వరకు బ్యాటరీ, కలర్‌ఓఎస్ 15, హంటర్ యాంటెన్నా తదితర ఫీచర్లు వీటిలో ఉంటాయని పేర్కొంది. భారతీయ పరిస్థితులకు తగ్గట్లుగా దుమ్మూ, నీరు, ఇతరత్రా ద్రవాల నుంచి అత్యధిక రక్షణ ఉండేలా రూపొందిచినట్లు ఒప్పో ఇండియా ప్రోడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సేవియో డిసౌజా వివరించారు. దేశీయంగా కార్యకలా పాల విస్తరణపై నిరంతరం పెట్టు బడులు పెడుతున్నట్లు చెప్పారు. భారత్‌లో స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తి కోసం నోయిడాలో 110 ఎకరాల్లో తయారీ ప్లాంటును నెలకొల్పినట్లు వివరించారు. తమ ఎఫ్27 ప్రోప్లస్ స్మార్ట్‌ఫోన్లకు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తదితర మార్కెట్లలో భారీ స్పందన లభిస్తోందన్నారు. ఎఫ్29 స్మార్ట్‌ఫోన్ల మీద ఎస్‌బీఐ కార్డ్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మొదలైన వాటిపై 10% వరకు క్యాష్‌బ్యాక్, 10% వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆఫర్లు ఉంటాయి.

## ఎడిటోరియల్

# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా

### పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు

### పలుచోట్ల తప్పుల తడకగా సాగిందంటూ నిరసనలు

పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే




లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్‌-ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించాలని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి.

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ!

**పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది.**




మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్ధితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్ధతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల

జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఃజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

# భారతీయులు 500 ఏళ్ల కల నెరవేరింది



### అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు

### వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది

### ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా, అశోక్ సింఘాల్ సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ పక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవద్ధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని.. వారి సంకల్పం నేటితో నెరవేరిందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరిందని తెలిపారు.ఇక ధ్వజారోహణ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ హాజరయ్యారు.రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.